## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

చిన్నమండెం జనవరి 30 ప్రభాతవార్త:



ఫిబ్రవరి 1 వ తేదీ ఆదివారం వచ్చిన కారణంగా పింఛన్ల పంపిణీ ప్రభుత్వ ఆదేశానుసారం జనవరి 31 వ తేదీ శనివారం ఉదయం 7 గంటల నుండి పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఎంపిడిఓ ఆదినారాయణ తెలిపారు. వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, అదేవిధంగా డప్పు కళాకారులకు పెన్షన్లు ను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం ఏడు గంటల నుండి ఈ పెన్షన్లు పంపిణీ కార్యక్రమం మొదలవుతుండడంతో పెన్షన్లు పంపిణీ చేసేవారు మీ ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ డబ్బులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఇంటి వద్దనే ఉండి పెన్షన్ దారులు పెన్షన్ రుణాలను సకాలములో పొందాలని తెలుపుతూ అందరూ సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## అఖిలభారత రెడ్డి సంఘంలో నియామకం

బద్వేలు అర్బన్, జనవరి 30, ప్రభాతవార్త



అఖిలభారత రెడ్డి సంఘం లో రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అట్లూరు మండలం కొండూరు గ్రామానికి చెందిన దేవి రెడ్డి తులసిరెడ్డినీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులుగా, బద్వేలు మున్సిపాలిటి పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన ఊరు బిండి తిరుపతిరెడ్డి (మహేష్)ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా, బద్వేలు పట్టణానికి చెందిన నరమల పెంచల్ రెడ్డి బద్వేలు మున్సిపాలిటీ అధ్యక్షులుగా, బి.మఠం మండల అధ్యక్షులుగా పూల చెన్నుపల్లె పల్లె గ్రామానికి చెందిన బద్వేలు వెంకటసుబ్బారెడ్డి, అట్లూరు మండల అధ్యక్షులుగా అరవ భాస్కర్‌రెడ్డి, బికోడూరు మండల అధ్యక్షులుగా పెద్దిరెడ్డి రమణారెడ్డినీ నియామక పత్రాలు అందజేసి వారిని నియమించినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల. వెంకటసుబ్బారెడ్డి తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ అఖిల భారత రెడ్డి సంఘం లో పదవులు చేపట్టిన ప్రతి ఒక్కరూ వారి శక్తి మేర కృషి చేసి సంఘాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. పలువురు మాట్లాడుతూ అఖిలభారత రెడ్డి సంఘం అభివృద్ధికి, బలోపేతానికి మా శాయశక్తుల కృషి చేస్తామని ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నగేండ్ల వెంకటసుబ్బారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## అక్రమాలకు పాల్పడుతున్న కళాశాలలపై నిరక్ష్యం

ఎడ్యుకేషన్ జనవరి 30 ప్రభాతవార్త :




ఇంటర్ ప్రాక్టికల్స్ పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న కార్పొరేట్ ప్రవేట్ జూనియర్ కళాశాలలపై విచారణ జరిపించాలని ఆర్ఐఓ వైఖరికి నిరసనగా శుక్రవారం పిడిఎస్‌యు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఇంటర్ ప్రాంతీయ అధికారి ఆర్ఐఓ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ జరుగుతున్నాయని కడప జిల్లాలో ఉన్న కార్పొరేట్ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు మార్కులు అధికంగా వేస్తామని చెప్పి ఒక్కో విద్యార్థులు దగ్గర వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఆర్ఐఓ స్పందించి కార్పొరేట్ ప్రైవేట్ జూనియర్ కళాశాలలను ఆకస్మిక తనిఖీ చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు జిల్లా,నగర నాయకులు రిషికేష్, చందు, జస్వంత్, అఖిల్, సురేష్, సిద్ధార్థ, ప్రేమ్, ధనుష్, ప్రసాద్, నిర్మల్ కుమార్ పాల్గొన్నారు.

## ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేయాలి

లక్కిరెడ్డిపల్లి జనవరి 30 ప్రభాతవార్త



రబీలో సాగు చేసిన అన్ని పంటలకు ఫిబ్రవరి నెల ఆఖరిలోపు ఈ క్రాప్ట్ బుకింగ్ తప్పు జరిగే చేయించాలని జెడిఎ శివనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లి మండలంలోని రెడ్డివారిపల్లి దండోలపల్లి గ్రామాలలో పర్యటించి వరి పంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఈ రబీకి ఏఏ పంటలు సాగు చేశారు ఎన్ని ఎకరాల్లో పంట సాగు చేశారని వ్యవసాయ అధికారులు అడిగారు. లక్కరెడ్డిపల్లి మండలంలో ఈ రబీకి 2100 ఎకరాలలో పంటలు సాగు చేశారని సాగుచేసిన ప్రతి పంటకు 90 ఈక్రాప్ బుకింగ్ చేశామని ఏవో రాజకుమారి జెడిఎ దృష్టికి తీసుకెళ్లారు. ఎరువుల దుకాణాలలో అక్రమాలు జరగకుండా నకిలీ ఎరువులు విక్రయించకుండా తగు చర్యలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులకు అందుబాటులో ఉండి పంట సాగు విధానము సలహాలు సూచనలు రైతులకు అందించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది అసిస్టెంట్ అగ్రికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

## నిరంకుశ వైఖరికి నిరసనగా సమ్మెకు సమాయత్తం

మైదుకూరు, జనవరి 30, ప్రభాతవార్త:



కడప డిపిటిఓ నిరంకుశ వైఖరికి నిరసనగా గత 74 రోజులుగా నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కడప రీజినల్ కమిటీ నిర్వహిస్తున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా సమస్యలను పరిష్కరించకుండా ఇంకా జటిలం చేస్తున్న డిపిటీవో మీద 4/2/26 వ తేదీన ఆమరణ నిరాహార దీక్షలు, 14/2/26 వ తేదీ తర్వాత ఏ రోజైనా సమ్మెలోకి వెళ్లేందుకు ఉద్యోగస్తులందరూ సంసిద్ధంగా ఉండాలని కోరుతూ ఉద్యోగస్తులను సమ్మెకు సమాయత్తం కావాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.వి శివారెడ్డి కోరారు. శుక్రవారం మైదుకూరు లోని మేధా డిఫెన్స్ అకాడమీలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి డిపో కార్యదర్శి సుబ్బరాయుడు అధ్యక్షత వహించగా, జోనల్ కమిటీ మెంబర్స్ కె.సుబ్బారావు, ఎస్.ఎం వలి, రీజినల్ ప్రెసిడెంట్ నాగముని, రీజినల్ కార్యదర్శి పి.సుధాకర్, డిపో నాయకులు, గ్యారేజ్ నాయకులు మహిళా సోదరీమణులు మరియు అధిక సంఖ్యలో ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే వినతి

గాలివీడు, జనవరి 30(ప్రభాతవార్త):



ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) నాయకులు శుక్రవారం గాలివీడు తహసీల్దార్ భాగ్యలతను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్టీయు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మూడు దశల ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా మొదటి దశలో మండల స్థాయిలో తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించినట్లు పేర్కొన్నారు. రెండవ దశలో ఫిబ్రవరి 10న జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నా మూడవ దశలో ఫిబ్రవరి 25న ఛలో విజయవాడ కార్యక్రమంతో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు మండల అధ్యక్షులు చిన్నకోట్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నాగరాజు, సంఘ సభ్యులు రాజశేఖర్, చంద్రశేఖర్, చలపతి, కృష్ణారెడ్డి, రమణారెడ్డి, నాగరాజు, మున్వర్‌బాషా, గౌస్ మొద్దీన్, రమేష్‌నాయక్, బివి నాయక్, జగదీష్, చక్రధర్‌రెడ్డి, కుసుమ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ శ్రేణులు పింఛన్ల పంపిణీలో పాల్గొనాలి

చిన్నమండెం జనవరి 30 ప్రభాత వార్త:

మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు,మండల కమిటీ గ్రామ కమిటీ నాయకులు,కార్యకర్తలు, పార్టీ ఆదేశాలు మేరకు శనివారం 31 వ తేదీ ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో పాల్గొని ఫొటోలను మై టీడీపీ యాప్‌లో అప్లోడ్ చేసి ఈ కార్యక్రమం ప్రజలలోకి తీసుకోని పోవాలని మండల టీడీపీ అధ్యక్షుడు ముగి రెడ్డెప్ప తెలిపారు. మండలంలోని 13గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## పీహెచ్‌సీలో జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ

మదనపల్లె క్రైమ్, జనవరి 30 ప్రభాతవార్త.:



అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి లక్ష్మీ నరసయ్య శుక్రవారం సీటీఎం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను స్వయంగా పరిశీలించిన ఆయన, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. మరింత మెరుగ్గా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. తనిఖీలో భాగంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించి, రికార్డులను, గర్భిణీలకు అందుతున్న సేవలు, ప్రసవాల నమోదును పరిశీలించారు. అనంతరం సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో డాక్టర్ లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు కీలక పాత్ర పోషించాలన్నారు. సేవల్లో లోపాలు ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో సీటీఎం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కృపలత, టిబి సూపర్వైజర్ ప్రభాకర్, సిబ్బంది, ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## జివిఆర్ ఉచిత బలిజ కుల వివాహ పరిచయ వేదిక

ప్రొద్దుటూరు, జనవరి 30, ప్రభాతవార్త



పట్టణంలో బలిజ వంశీయుల సహకారంతో ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం స్థానిక కెఎస్సార్ అండ్ సి ఆర్సీ బలిజ సంఘం కళ్యాణ మండపం నందు ఉచిత బలిజ కుల వివాహ పరిచయ కార్యక్రమమాన్ని ఏర్పాటు చేసినట్లు జివిఆర్ ఉచిత బలిజ వివాహ పరిచయ వేదిక నియోజకవర్గ అధ్యక్షుడు అల్లం చంద్రశేఖర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత 5 సంవత్సరాల నుండి ఈ వేదిక ద్వారా పెళ్ళికాని యువతీ యువకులకు వివాహాలు చేయటానికి వివాహ పరిచయ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని వివరించారు. అభ్యర్థులు ఆదివారం ఉదయం 9 నుండి 12 లోపు రిజిష్టరు చేయించు కోవాలని, ఉదయం 9 గంటల నుండి 4గంటల వరకు వధూవరుల పరిచయ కార్యక్రమం ఉంటుందని, మధ్యాహ్నం 2 నుండి 3 గంటల వరకు భోజన కార్యక్రమం, తిరిగి 4 గంటల వరకు అభ్యర్థులకు కౌన్సిలింగ్ కార్యక్రమం జరుగుతుందని వివరించారు.

## పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

సుండుపల్లి, జనవరి 30,ప్రభాతవార్త :



మండల పరిధిలో జి రెడ్డివారిపల్లి గ్రామ పంచాయితీ చప్పిడివాండ్లపలి నందు పాడి ఆరోగ్య శిబిరం పశు ఆరోగ్య శిబిరంను సుండుపల్లి మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు, మరియు రాష్ట్ర అధికారి ప్రతినిధి మహేష్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ శిబిరంలో మొత్తం 48 పశువులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరం వివరాలను అధికారులు వెల్లడిస్తూ.. మొత్తం 54 మంది రైతులు ఈ కార్యక్రమం ద్వారా ప్రయోజనం పొందారని తెలిపారు. ప్రధాన కార్యాలయం విజయవాడ నుండి డాక్టర్ టివి సుధాకర్ సంయుక్త సంచాలకులు పరిశీలకులుగా విచ్చేసి పాడి రైతులు తమ పశువుల ఆరోగ్యంపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి ప్రభుత్వ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కే గుణశేఖర్ పిల్లాయ్, రాయచోటి మరియు రాజంపేట ఉపసంచాలకులు డాక్టర్ మాలకొండయ్య, డాక్టర్ విజయభాస్కర్, పశు సంవర్ధక సహాయ సంచాలకులు డా.విజయ్ కుమార్ కొమ్మినేని, సుండుపల్లి మండల పశు వైద్యులు డా. రవి కుమార్‌నారే, వీరబల్లి పశువైద్యాధికారి గణేష్, 1962 డాక్టర్ గణేష్, స్థానిక పశుసంవర్ధక శాఖ సహాయకులు బాలగంగాధర్, టి.సుండుపల్లి మండల పశువైద్య సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వ్యక్తిగత శుభ్రత పాటించాలి

నందలూరు,జనవరి 30 ప్రభాతవార్త :




ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రతను పాటించాలని మండల ప్రభుత్వ వైద్యాధికారి శరత్ కమల్, ఎన్‌డిడి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఇంతియాజులు సూచించారు. మహాత్మ గాంధీ వర్ధంతి సందర్బంగా శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే స్కూల్‌లో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన అయోడిన్ లోపం, స్పర్శ (లెప్రసి గురించి) కీటక జనత వ్యాధుల గురించి తెలియజేశారు. ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహించాలని చెప్పార. దోమల నిలవ ప్రదేశాలను ఆరోగ్య కార్యకర్త యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటనారాయణ, ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, సిద్దపట్టం సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు, మండల సూపర్వైజర్ సునీల్, హెల్త్ అసిస్టెంట్ మధుసూదన్ రెడ్డి, ఎం.ఎల్.హెచ్.పి ఆరిఫ్ బాబు, ఏఎన్ఎం అంజనమ్మ,ఆశా కార్యకర్త రేణుక దేవి, లక్షి మదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కళాజాత

పులివెందుల,జనవరి 30 , ప్రభాత వార్త :



పులివెందుల నియోజక వర్గ పరిధిలోని వేముల మండలం ఎద్దులయేని గ్రామంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళాజాత ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఫీల్డ్ ఆఫీసర్ కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఖాతాదారుల శ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా ఏపీజీబీ కృషి చేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను ఖాతాదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏటీఎం నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ సేవల గురించి వివరించారు, ఇన్సూరెన్స్ కిమ్స్ గురించి ఆయన ఖాతాదారులకు విశదీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్పి రాణి, కళాకారులు వెంకటేశ్వర్లు, రాజు, చిన్ని రాఘవ, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

నందలూరు, జనవరి 30 ప్రభాతవార్త :

స్వర్ణాంధ్ర మదర్ ల్యాండ్ విక్టరీ స్కౌట్ గ్రూప్ సంస్థ ఆధ్వర్యంలో ఏఐటిఎస్ డీన్ దివంగత డాక్టర్ అరిగె సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం రాజంపేట పార్లమెంట్ స్థాయిలో శుక్రవారం విద్యార్థులకు విజ్డమ్ హై స్కూల్‌లో వక్తృత్వ పోటీలను నిర్వహించారు. పోటీలకు నందలూరు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్. శ్రీనివాసులు, సీపీఐ జిల్లా కార్యదర్శి పి. మహేష్, లయన్స్ క్లబ్ మండల అధ్యక్షులు కుర్ర మణి యాదవ్, ఉపాధ్యాయులు నాగేంద్ర ప్రసాద్, సంపత్ పవన్ కుమార్, లయన్ గందం గంగాధర్, పీఈటీలు పి. శ్రీనివాసులు, కె. సురేంద్ర, టాటా మోటార్స్ రాజంపేట మేనేజర్ హర్ష, అభిషేక్, స్వర్ణాంధ్ర సంస్థ అధ్యక్షులు వేపగుంట సాంరాజ్ హాజరయ్యారు. అతిథులు మదర్ తెరిసా చిత్రపటం ముందు జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో స్కౌట్ గ్రూప్ సభ్యులు నరసింహ సాయి, రూపేష్, జయ కుమార్, రెడ్డి శేఖర్ బాబు, ఎం. జస్వంత్తో పాటు విద్యార్థులు తదిత రులు పాల్గొన్నారు.



# ఎన్నికల మేనిఫెస్టోలో కూటమి ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

రాజంపేట, జనవరి 30 ప్రభాతవార్త:



ఉద్యోగ,ఉపాధ్యాయ పెన్షనర్లకు ఎన్నికల్లో కూటమి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు చేయాలని ఎస్టియు డిమాండ్ చేసింది. శుక్రవారం రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు అందులో భాగంగా స్థానిక తహసిల్దార్ పీర్ మున్నికి డిమాండ్లను కూడిన వినతి పత్రాన్ని రాజంపేట మండలం ఎస్‌టియు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం. వెంకటేశ్వర్లు, మల్లికార్జున రాజు అధ్యక్షతన అందజేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు వై సుబ్రమణ్యం రాజు, సత్యనారాయణ, పిల్లి రామకృష్ణ మాట్లాడుతూ జీవన వ్యయం నిరంతరం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితిలో రాష్ట్రంలోని ఉద్యోగులు ఉపాధ్యాయ, పెన్షనర్ల క్రింది న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 12వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేసి 30 ఐఆర్‌ను ప్రకటించాలని, సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.2004 సెప్టెంబర్ 1 కంటే ముందు నోటిఫికేషన్ ద్వారా నియామకం పొందిన 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు, పోలీసులు, ఇతర శాఖల ఉద్యోగులకు ఓపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెండవ దశలో ఫిబ్రవరి 10వ తేదీన అన్ని జిల్లా కలెక్టర్ ఆఫీసుల వద్ద జరిగే జిల్లాస్థాయి ధర్నా కార్యక్రమానికి,మూడవ దశలో ఫిబ్రవరి 25వ తేదీ చలో విజయవాడ కార్యక్రమానికి ఎస్టీయూ నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోరాటాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మురళీ మనోహర్ నర్సింహులు ఓబులేసు నాగరాజు గోపాల్ రెడ్డి పెంచలయ్య అన్నపూర్ణమ్మ, సుభాషిణి, హేమలత,మోహన్ రావు చంద్రశేఖర్ శంకర్ నాయక్, శివ సుబ్రమణ్యం, గంగిరెడ్డి, భాస్కర్, సూరి, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు ఆరోగ్య శిబిరాల ద్వారా వైద్యం

తంబళ్లపల్లె జనవరి 29 ప్రభాతవార్త :



మండలంలో రాష్ట్ర ప్రభుత్వం, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 22 గ్రామాలలో పశు ఆరోగ్య శిబిరాల ద్వారా ఈనెల 19వ తేదీ నుండి 30 వరకు 4612 పశువులకు వైద్యం అందించామని మండల పశువైద్యాధికారి విక్రమ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆర్ఎన్ తాండ, జుంజుర పెంట పంచాయతీలలో పశువులకు బ్యూటీ టాక్స్ పిచికారి, గర్భకోశ వ్యాధులకు చికిత్స, నట్టల నివారణకు ముందు తాపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు సీజనల్ వ్యాధుల నివారణకు టీకాలు వేయించుకోవాలని అదేవిధంగా పశు బీమా పథకం కింద పాడి రైతులు రూ300 చెల్లించి రూ మూడేళ్ల కాలానికి 30వేలు బీమా పొందవచ్చని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబులెన్స్ డాక్టర్ ఇందు, సహాయకులు భాస్కర్ రెడ్డి, సాదిక్ భాషా, శివానాయక్, బాబ్జాన్, నాయక్, ప్రవీణ్, రమేష్ పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై 'శక్తి' బృందాల అవగాహన

మదనపల్లె క్రైమ్, జనవరి 30 ప్రభాతవార్త.



సైబర్ నేరాలు, మత్తు పదార్థాలపై శక్తి బృందాల శుక్రవారం జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళల భద్రత, చిన్నారుల రక్షణే కర్తవ్యంగా జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు శక్తి బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించాయి. ఆపద సమయంలో శక్తి యాప్ ను ఏ విధంగా ఉపయోగించాలో, యాప్ ఎలా రక్షణ కవచంలా నిలుస్తుందో పోలీసులు ప్రజలకువివరించారు. ఆకతాయిల వేధింపులు, అపరిచిత వ్యక్తుల నుండి ఇబ్బందులు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని, విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న ఎస్సైలు, మహిళా పోలీసులు, శక్తి బృంద సభ్యులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి తాసిల్దార్‌కు వినతి.

తంబళ్లపల్లె జనవరి 30 ప్రభాతవార్త :



ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్క రించాలని శుక్రవారం ఎస్టియు ఉపాధ్యాయ సంఘం నాయకులు తాసిల్దార్ శ్రీనివాసులు కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల పెన్షన్ దారులకు ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ నెరవేర్చాలని, 12వ వేతన సవరణ సంఘం ఏర్పాటు చేసి 30!! మధ్యం తర భృతి చెల్లించాలని, పెన్షన్ దారుల ఆర్థిక బకాయిలు చెల్లించాలని, సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ అమలు చేయాలన్నారు, ఉద్యోగ విరమణ చేసిన మరుసటి రోజు పెన్షన్ చెల్లించాలని, నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలని ఇంకా పలు సమస్యలపై ఎస్ టి యు అధ్యక్షులు యాసనుల్లా, వెంకట నరసప్ప, రెడ్డప్ప రెడ్డి, రమేష్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, సాంబశివ, సత్యనారాయణ, సుధాకర్, మెహరీన్, సిని, రిత్విక సవేరి ఉపాధ్యాయులు వినతి పత్రం అందజేశారు.

## సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తా

తంబళ్లపల్లె జనవరి 30 ప్రభాతవార్త :



మండలంలోని ప్రతి భూ సమస్యను క్షుణ్ణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తానని తాసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత నూతన పట్టాదార్ పాస్పుక్కుల సమావేశాలలో వచ్చిన సమస్యలపై మా అధికారులు రైతులను సమన్వయపరిచి పరిష్కార మార్గానికి సూచనలు ఇస్తున్నట్లు చెప్పారు. భూ సమస్యల పరిష్కారంలో జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ ఆదేశాలతో చొరవ చూపిస్తున్నట్లు చెప్పారు. ఈ సమీక్షలో ఆర్ఐ ముద్దుకృష్ణ, మండల వీఆర్వోలు, టిడిపి నాయకులు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీజీ వర్ధంతి..

కడప కార్పొరేషన్ జనవరి 30 ప్రభాతవార్త:



శుక్రవారం కడప జిల్లాకేంద్ర గ్రంథాలయం లో గాంధీజీ వర్ధంతి సందర్బంగా గాంధీ చిత్రపటానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దాసరి భానుప్రకాష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతిపితగా ప్రసిద్ధి గాంచిన మహాత్మాగాంధీ వర్ధంతిని ఏటా మన దేశంలో జనవరి 30న జరుపుకుంటామన్నారు. మోహన్ దాస్ కరంచంద్ గాంధీ జనవరి 30 1948 సాయంత్రం బిర్లా నివాసంలో ప్రార్ధనా మందిరానికి వెళుతుండగా హత్యకు గురయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యస్.అమీరుద్దీన్, జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది పాఠకులు పాల్గొన్నారు.

## మహనీయుడు గాంధీ

చౌడేపల్లి, జనవరి 30 ప్రభాతవార్త



అహింసా అనే ఆయుధాన్ని జాతికందించిన మహనీయుడు గాంధీ అని పలువురన్నారు. శుక్రవారం గాంధీజీ 78వ వర్ధంతి సందర్బంగా ఉన్నతపాఠశాల వద్దగల ఆయన విగ్రహానికి, ఆలయం వద్ద వాసవీ- వనితాక్లబ్ ఆధ్వర్యంలో పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక కన్యకాపరమేశ్వరీ ఆలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. వాసవీ ఇంటర్నేషనల్ మల్టిపుల్ ట్రెజరర్ ఇస్సా నాగలక్ష్మి,వాసవీ-వనితాక్లబ్ అధ్యక్షులు అమరావతి శ్రీనాథ్, రంగవల్లి, కార్యదర్శి నాగలక్ష్మి, కోవాధికారులు వాణి, అమరనాథ్, సభ్యులు రామ్‌కుమార్, సుబ్రమణ్యం, ఉషారాణి, చంద్రకళ, చెన్నరాయశెట్టి సభ్యులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ

ప్రొద్దుటూరు జనవరి 30 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మైనారిటీ టిడిపి నాయకులు వి ఎస్ ముక్తియార్ రాష్ట్ర షేక్/షీక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్‌గా నియమించబడిన సందర్భంగా మరియు గాంధీ వర్ధంతి ని పురస్కరించుకొని దస్తుమియా అండ్ సన్స్ షేక్ ఖాదర్ వలీ అండ్ మై హోమ్ అప్పయర్స్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, విఎస్‌ముక్తియర్‌ల చేతుల మీదుగా శుక్రవారం దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విఎస్ ముక్తియార్ మాట్లాడుతూ చలికాలంలో దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు సమాజంలో చాలామంది దళితులు ఉన్నారని ఖాదర్ వలీని ఆదర్శంగా తీసుకొని ముందుకు వచ్చి దివ్యాంగులను ఆదుకోవాలని కోరారు. దివ్యాంగుల సొసైటీ రాష్ట్ర కన్వీనర్ దొడియం అఫ్జల్ మాట్లాడుతూ దివ్యాంగులలో చాలామంది పేదవారు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చలపతి రావు అబ్దుల్ రషీద్ సావిత్రి కృష్ణవేణి శైలజ కృప సాగర్ డిస్కో రమణ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ఠవ్యాధి పై అవగాహనా సదస్సు

సుండుపల్లె, జనవరి 30,ప్రభాతవార్త:



రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో ని మడితాడు నందు గాంధీజీ వర్ధంతి సందర్బంగా కుష్ఠవ్యాధిపై డాక్టర్ శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతు చర్మం పై స్పర్శ లేని మచ్చలు, ముఖం, చెవులు,ఎదపై బుడిపెలు, కనురెప్పలు రాలి పోవడం, ముక్కు దూలం అణిగి పోవడం,చెప్పులు జారీ పోవడం, పాదాలు మరియు చేతులలో పుండ్లు రావడం. ఈ లక్షణాలు ఉంటే కుష్ఠవ్యాధి గా అనుమానించావచ్చు అనియు,ఈ లక్షణాలు ఉన్నవాళ్ల జబ్బు నిర్ధారణ అయితే ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందనియు, 12 నెలలు మందులు వాడితే పూర్తిగా నయము అవుతుందనియు లేని చో అంగవ్యకల్యం వస్తుందని తెలియజేసారు. మరియు హెచ్ఐవిపై అవగాహనా కల్పించారు. ఈ ప్రోగ్రాము నందు ఏంపిహెచ్ఇఒ వీరనారాయణ మరియు హెచ్ఐవిపై డిఆర్‌పి అల్లావాలి అవగాహన కల్పించారు. సిహెచ్ఒలు ఎఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రమాద రహిత డ్రైవర్లకు ఘన సత్కారం

ప్రొద్దుటూరు జనవరి 30 ప్రభాతవార్త



జాతీయ రహదారి భద్రత మాసం సందర్భంగ రాష్ట్ర జోనల్ రీజియన్ స్థాయిలలో ఉత్తమ ప్రమాద రహిత డ్రైవర్లకు కడప రీజినల్ మేనేజర్ మరియు డిపో మేనేజర్ల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. సత్కారం అందుకున్న డ్రైవర్ల లో వి ప్రసాద్ ఎంసీఓ రెడ్డి ఎమ్మెస్ కుమార్ అయ్య వారప్ప మరియు ఏవీఎస్ఎన్ రెడ్డి లు ఉన్నారు ఈ సందర్భంగా వీరందరికీ ప్రొద్దుటూరు డిపో ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ అభినందనలు తెలిపారు.

## జాతీయ రహదారిపై కారు దగ్ధం

పీలేరు, జనవరి 30 ప్రభాతవార్త :



పీలేరు మదనపల్లి జాతీయ రహదారిపై మంటలు చెలరేగి కారు పూర్తిగా దగ్ధమైన సంఘటన సాయంత్రం పీలేరు మండలం బోడుమలవారిపల్లె పంచాయతీ మేకలవాని కాల్వ వద్ద జరిగింది. పీలేరుకు చెందిన న్యాయవాది చంద్రకుమార్ రెడ్డి తన వ్యక్తిగత పనుల నిమిత్తం తన సొంత కారులో మదనపల్లెతిరుపతి జాతీయ రహదారిపై వెళుతుండగా మేకలవానికాల్వ వద్దకు రాగానే కారు ముందు భాగం నుంచి పొగలు వచ్చాయి. పొగలు గమనించిన ఆయన వెంటనే కారును రోడ్డు పక్కన ఆపి కారు నుంచి దిగేశాడు. ఇంతలో మంటలు ఎక్కువై కారు ముందు భాగం అంతటా వ్యాపించాయి. దీంతో ఆయన వెంటనే స్థానిక అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అయితే కారు పూర్తిగా మంటలకు ఆహుతయ్యింది. ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## బోయకొండ కింద ఆటో బోల్తా

బోయకొండ(చౌడేపల్లి), జనవరి 30 ప్రభాతవార్త

శక్తిక్షేత్రం బోయకొండ గంగాపురంలో ఆటో బోల్తాపడి 12మందికి గాయాలయ్యాయి. ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం, ఆలయ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. గుంటూరు వద్దగల రేపల్లికి చెందిన వలస కూలీలు సోమల మండలం కందూరుకు వరినాట్లు వేసే పనికోసం వచ్చారు. అమ్మవారిని దర్శించుకోవాలని ఆటో ద్వారా బోయకొండకు చేరుకొన్నారు. దర్శనానంతరం తిరుగు ప్రయాణంలో ఆటో కొండ దిగుతూ అడ్డరోడ్డు దాటగానే అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో రేపల్లెకు చెందిన ఏడుకొండలు(45), వెంకటేశ్వరమ్మ(47), విజయ(34), అనిత(32), వీరమ్మ(43), మాధవి(37), శివరామకృష్ణ(45) మరో 5గురు గాయాలపాలయ్యారు. ఆలయ ఇఓ ఏకాంబరం, సిబ్బంది క్షతగాత్రులను 108సేవల ద్వారా మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## 12వ పిఆర్సీ కమీషన్‌ను నియమించాలి : ఎస్టీయు

చౌడేపల్లి, జనవరి 30 ప్రభాతవార్త

ఉద్యోగ, ఉపాధ్యాయులకు వెంటనే 12వ పిఆర్సీ కమీషన్‌ను నియమించాలని ఎస్టీయు జిల్లా, మండల నాయకులు లింగమూర్తి యాదవ్, వసంతమ్మలు డిమాండ్ చేసారు. రాష్ట్ర ఎస్టీయు పిలుపు మేరకు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ భూపతి పార్వతికి అందించారు. తమ సమస్యల సాధన కోసం శాంతి యువతంగా దశలవారీగా ఉద్యమిస్తామన్నారు. ఎస్టీయు నాయకులు ఏవి సుబ్రమణ్యం, తులసి, నాగరాజ, సుమిత్ర, నాగరత్నమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్
## కార్యక్రమంలో భాషా అభ్యాస వర్క్‌షాప్



బద్వేలు అర్బన్, జనవరి 30, ప్రభాతవార్త

భారత ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం"ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" లో భాగంగా పంజాబ్ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య భాషా, సాంస్కృతిక ఐక్యతను పెంపొందించే ఉద్దేశంతో ఒక ప్రత్యేక లాంగ్వేజ్ ఉంది లెర్నింగ్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో భాగంగా శుక్రవారం బద్వేల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఈ వర్క్‌షాప్‌లో విద్యార్థులకు పంజాబీ, తెలుగు భాషలలో ప్రాథమిక పదాలు, అభివాదాలు, రోజువారీ సంభాషణలను పరిచయం చేశారు. అలాగే రెండు రాష్ట్రాల సంస్కృతి, పండుగలు, సంప్రదాయాలు, ఆహార అలవాట్లపై అవగాహన కల్పించారు. భాషా క్విజ్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను ఉత్సాహంగా పాల్గొనేలా చేశాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో జాతీయ సమైక్యత, భిన్నత్వంలో ఏకత్వం, పరస్పర గౌరవ భావనలు మరింత బలపడ్డాయని నిర్వాహకులు తెలిపారు. ఇతర రాష్ట్రాల భాషలను నేర్చుకోవడం ద్వారా దేశ వైవిధ్యంపై గౌరవం పెరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజులపల్లి వెంకట సుబ్బారెడ్డి పేర్కొన్నారు. అలాగే"ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో భారతదేశం ఒకే కుటుంబం అనే భావనను బలపరుస్తాయి" అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ జి. భారతి, అనీషాబేగం, పి. ఆర్థర్, రామసుబ్బారావు, ఎన్.వి.శేషారెడ్డి, చింతంరెడ్డి రామచంద్రారెడ్డి తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాధన చేస్తే జీవితంలో మంచి భవిష్యత్తు



లక్కిరెడ్డిపల్లి జనవరి 30 ప్రభాతవార్త

10 తరగతిలో మ్యాథమెటిక్స్ సైన్స్‌లో సాధన ఉంటే మంచి భవిష్యత్తు ఉంటుందని ఎంపీడీవో రెడ్డయ్య పేర్కొన్నారు శుక్రవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్ 10వ తరగతి విద్యార్థులతో ఆయన సమావేశమయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్ ఏ 1ఎఫ్ ఏ 2 ఎఫ్ ఏ 3 పరీక్షల్లో ఫలితాల గురించి విద్యార్థులతో మాట్లాడారు సబ్జెక్టుల వారిగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చిలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఉంటాయని మీరు దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు రాత్రింబవులు కష్టపడితే మంచి ఫలితాలు వస్తాయన్నారు పదవ తరగతి లోనే పునాది గట్టిగా ఉంటే జీవితంలో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రతి సబ్జెక్టులోని సబ్జెక్టులను సాధన చేస్తే సాధన చేస్తే పరీక్షలు నిర్భయంగా రాయచ్చు ఆయన అన్నారు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు అన్నిటిలోనూ మిన్నగా వస్తున్నారని ఈ ఏడాది పరీక్షలు కొడకా మండల స్థాయిలో మంచి ఫలితాలు సాధించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ చక్రే నాయక్ ప్రిన్సిపాల్ వారాల రమేష్ శివరామకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 21న జాతీయ సదస్సు

రాజంపేట, జనవరి 30 ప్రభాతవార్త



స్థానిక అన్నమాచార్య ఫార్మసీ కళాశాల ఒకరోజు జాతీయ సదస్సును 21 ఫిబ్రవరి 2026న నిర్వహించనున్నట్లు కళాశాల కార్యదర్శి డాక్టర్ సి.గంగిరెడ్డి తెలిపారు. ఔషధాల పరిశోధన, అభివృద్ధి అను పాత్ర ప్రదర్శనలకు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ఆధునికతలు అనే అంశంపై ఈ జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు శుక్రవారం కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. అన్నమాచార్య ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డి స్వర్ణలత ఈ జాతీయ సదస్సును పలు ఫార్మసీ కళాశాల విద్యార్థిని అధ్యాపక బృందానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఔషధ అభివృద్ధిలో జ్ఞానాన్ని పొందగలరని తెలిపారు. ఈ జాతీయ సదస్సు సందర్భంగా బ్రోచర్ల విడుదలలో కళాశాల వైస్ చైర్మన్ సి.ఎల్లారెడ్డి, డాక్టర్ పి ద్వారకనాథ్ రెడ్డి, డాక్టర్ ఎం దీప, డాక్టర్ డి వాసవి దేవి, వై. ప్రదీప్ కుమార్, ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు. కళాశాల కోశాధికారి సి అభిషేక్ రెడ్డి మరియు చైర్మన్ డాక్టర్ సి రామచంద్రరెడ్డిపై జాతీయ సదస్సు నిర్వహణను అభినందించారు.

## విద్యార్థులకు క్రీడలు ఎంతో అవసరం



సిద్ధవటం, జనవరి 30 ప్రభాతవార్త

విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని ఏపీ ఎస్పీ 11వ పోలీస్ పటాలయం కమాండెడ్ ఆనందరెడ్డి పేర్కొన్నారు మండలంలోని సాయి నగర్ గ్రామంలోని హ్యాపీ కిడ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మైదానంలో శుక్రవారం క్రీడలు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు పట్ల ఎంతో ఆసక్తి చూపాలని విద్యార్థులు, కోకో, వాలీబాల్, క్రికెట్, లాంగ్ జంప్ వంటి క్రీడలు ఎంతో ఉల్లాసాన్ని, ఉత్తేజాన్ని పెంచుతాయని ప్రతి ఒక్కరూ విద్యతోపాటు క్రీడలు పట్ల ఆసక్తి చూపాలని తెలిపారు హ్యాపీ కిడ్స్ స్కూల్ కరస్పాండెంట్, అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు రెండు రోజులపాటు నిర్వహించి, క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులు మీ పిల్లల పట్ల క్రీడల పట్ల ఆసక్తి చూపే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యాపీకిడ్స్ స్కూల్ ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎంపీ

పులివెందుల, జనవరి30, ప్రభాత వార్త :



పులివెందుల పట్టణంలో వైభవంగా కొనసాగుతున్న శ్రీ వెంకటరమణ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి స్వామిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎంపీకి ఆలయ అధికారులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేదపండితుల ఆశీర్వచనం స్వీకరించారు. దర్శన అనంతరం స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ మనోహర్ రెడ్డితో పాటు స్థానిక ప్రజా ప్రతి నిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల నిర్వహణపై ఆలయ కమిటీ సభ్యులను అభినందిస్తూ, సంప్రదాయాలను కాపాడు తూ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని ఎంపీ పేర్కొన్నారు.

## ప్రభుత్వం ఆర్థిక బకాయిలను చెల్లించాలి

మైదుకూరు, జనవరి 30, ప్రభాతవార్త:



ఎస్‌టియు రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఎస్టియు మైదుకూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు మండల డిప్యూటీ తహశిల్దార్ వారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కూశెట్టి పాలకొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, 12వ పిఆర్సి కమిషన్‌ను నియమించాలని, 30 శాతం తగ్గకుండా ఐఆర్ ప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న డిఏ బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కిరణ్ కుమార్ ఈశ్వరయ్య లతో పాటు జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరాజు, రీజినల్ కన్వీనర్ రమణయ్య, మండల ఆర్థిక కార్యదర్శి విజయ నరసింహారాజు జిల్లా కౌన్సిలర్లు మల్లేశ్వర్ రెడ్డి, బికే సురేష్ ,మీర్ సాబ్,నారాయణ ప్రసాద్,ఎస్ టి యు సీనియర్ నాయకులు హజరత్ రెడ్డి, మనోహర్, రామతీర్థప్రసాద్, సుబ్బరాయుడు, శ్రీనివాసులు, ప్రభాకర్, గురు ప్రతాప్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, కొండయ్య, అంకన్న,భగవాన్, వీరయ్య, బాలరాజు, వెంకటసుబ్బయ్య, జమీర్, మహిళా కన్వీనర్ శ్రీదేవి, కో కన్వీనర్ అపర్ణ,వరలక్ష్మి,సుజాత, నాగలక్ష్మి,పద్మలత, రాజమ్మ లు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

## హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణపై అవగాహనా సదస్సు



గాలివీడు, జనవరి 30(ప్రభాతవార్త):

ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ (పీసీఎస్ఎస్) స్వచ్ఛంధ సంస్థ ఆద్వర్యంలో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం గాలివీడు పోలీస్‌స్టేషన్ నందు ఎస్ఐ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీఎస్ఎస్ ప్రాజెక్టు మేనేజర్ టి.స్వాతి మాట్లాడుతూ హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాధి ఎలా వ్యాపిస్తుందో, ఎలా వ్యాపించదో, వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై వివరించారు. ఎయిడ్స్ యాక్ట్ -2017, ఏఆర్‌టీ మందులు ఏపీఎస్ఏసీఎస్ యాప్, టోల్‌ఫ్రీ నెంబర్ 1097 గురించి వివరించారు. ఎస్ఐ నరసింహారెడ్డి మాట్లాడుతూ హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ హెచ్ఐవీపై సరైన అవగాహన కలిగి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓఆర్‌డబ్ల్యు అంజనమ్మ పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి విద్యతో దేశ భవిష్యత్తుకు మణిహారం

తంబళ్లపల్లె జనవరి 30 ప్రభాతవార్త :



ప్రతి విద్యార్థి విద్యలో ప్రతిభ కనపరిచి ఉన్నత స్థాయికి చేరి దేశ భవిష్యత్తుకు మణిహారంగా నిలవాలని స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం ఆదర్శ పాఠశాలలో జరిగిన టెన్త్ విద్యార్థులు ఫేర్వెల్ డే లో పాల్గొని మాట్లాడుతూ టెన్త్ విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రగతి సోపానానికి నాంది పలకాలన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు క్రీడలు, క్రమశిక్షణ, పెద్దలపట్ల గౌరవం మీ భవిష్యత్తుకు కవచంగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా టెన్త్ విద్యార్థులకు అధ్యాపకులు, విద్యార్థులు ఫేర్వెల్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ త్యాగరాజు, ఏవో థామస్ రాజా, డిప్యూటీ ఎంపీడీవోలు ప్రసాద్, మారుతి కుమార్, స్కూల్ కమిటీ చైర్మన్ జయప్రద, వైస్ చైర్మన్ గులాం భాష, టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, క్లస్టర్ ఇన్చార్జిలు బేరి శ్రీనివాసులు, కాల నారాయణ, నరసింహులు, నరేంద్ర, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బోయకొండపై ప్రత్యేక దృష్టి : డిఐజి కోయా ప్రవీణ్

బోయకొండ(చౌడేపల్లి), జనవరి 30 ప్రభాతవార్త



శక్తిక్షేత్రం బోయకొండపై ప్రత్యేక దృష్టిని సారిస్తున్నట్లు కర్నూలు రేంజ్ డిఐజి కోయా ప్రవీణ్ అన్నారు. శక్తిస్వరూపిణి బోయకొండ గంగమ్మను ఆయన దర్శించుకొన్నారు. ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం, తేదేపా నియోజకవర్గ నాయకులు మదుసూధన్ నాయుడు, గువ్వల రమేష్‌రెడ్డిలు డిఐజికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. రాహుకాలాభిషేకం అనంతరం అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. మండపలంలో వేదాశీర్వాదం, అమ్మవారి మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఆలయ చరిత్రను అడిగి తెలుసుకొన్నారు. నూతనంగా అన్నమయ్య జిల్లాలోకి చౌడేపల్లి, పుంగనూరులు వచ్చాయనీ, ఆయా ప్రాంతాలను పర్యటించడంలో భాగంగా అమ్మవారి మహిమ తెలుసుకొని దర్శనానికి వచ్చినట్లు డిఐజి కోయా ప్రవీణ్ అన్నారు. కొండకు అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు కాబట్టి తగిన చర్యలు తీసుకొంటున్నట్లు వివరించారు. ముఖ్యంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, డిఎస్పీ మహేంద్ర, పుంగనూరు అర్బన్, రూరల్(చౌడేపల్లి)సిఐలు సుబ్బరాయుడు, సాయిప్రసాద్, ఎస్ఐ నాగేశ్వరరావు, సోమల ఎఎంసి ఛేర్మన్ శ్రీనివాసులు నాయుడు, తేదేపా నాయకులు ఆవుల రామచంద్రయ్య, పూల చంద్రమౌళి, సుబ్రమణ్యంరాజు, శ్రీధర్‌రాజు(గిరి), బోయకొండ సుబ్బు, సోము, రెడ్డిప్రసాద్, అర్జున్‌రాయల్, నాయకులు, కార్యకర్తలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కృత్రిమ మేధస్సు పై అవగాహన పెంచుకోవాలి

కురబలకోట జనవరి 30. ప్రభాతవార్త.




మండలం అంగళ్లకు సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం వారు శుక్రవారం కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా - హైదరాబాద్ చాప్టర్ సహకారంతో"సి.ఎస్.ఐ ఏ.ఐ 100కే - ఏ.ఐ రెడీనెస్ సెషన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరుకు చెందిన టెక్స్ అకాడమీ, ఫుల్ స్టాక్ జావా ట్రైనర్ ఎం. చంద్ర శేఖర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా కృత్రిమ మేధస్సు రంగంలో లక్ష మంది యువతకు శిక్షణ ఇవ్వాలనే సి.ఎస్.ఐ లక్ష్యంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర మరియు భారత ప్రభుత్వ జాతీయ ఏ.ఐ మిషన్‌కు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు అధ్యాపకులు కూడా పాల్గొని నూతన టెక్నాలజీలు అయిన మెషిన్ లెర్నింగ్, జెనెరేటివ్ ఏ.ఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ లపై శిక్షణ పొందడం ద్వారా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన సి.ఎస్.ఐ డిజిటల్ సర్టిఫికేట్‌ను అందజేస్తారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఎం.శ్రీదేవి, కో ఆర్డినేటర్ డాక్టర్ ఆర్ నిత్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోండి

రాయచోటి జనవరి 30 ప్రభాతవార్త



ఎవరెవరి ఇంటి చుట్టుపక్కల ప్రాంతాలలో శుభ్రంగా ఉంచుకోవాలని రాయచోటి మండల ఎంపీడీవో బి పరిపూర్ణ అరుంధతి అన్నారు. వివరాల్లోకెళితే కాటిమాకుంట గ్రామం బొట్లచెరువులోని ఎంపీపీ స్కూల్‌ను విజిట్ చేసి అక్కడ ఉన్న ఉపాధ్యాయునికి దిశ నిర్దేశం చేశారు. ఆ పాఠశాలలో ఉన్నటువంటి పిల్లలు కూడా కొన్ని ప్రశ్నలు వేసి మీరు క్రమశిక్షణతో శ్రద్ధగా పాఠాలను నేర్చుకోవాలని అప్పుడే మీ జీవితాలు బాగుంటాయని ఆమె అన్నారు. చెత్త చదరాన్ని క్లీన్ చేయించి, ట్యాంకు పరిసర ప్రాంతాలలో తమరు శుభ్రంగా పెట్టుకున్నట్లైతే ఎలాంటి వ్యాధులు శోకవని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని ఆమె అక్కడ ప్రజలకు తెలియజేశారు. బొట్లచెరువులోని కోదండ రామాలయం సమీపంలోని చెత్తాచెదారాన్ని ఎత్తి వేయించి, గ్రామంలో ఎక్కడ బడితే అక్కడ మురికి నీరు ప్రవహించి ఇండ్లలోకి పోతుంటే ఉపాధి కూలీలతో ఇంకుడు గుంతలు తొవ్వించి మురికి నీరును అందులోకి మళ్లించేటట్లు ఏర్పాటుచేసి అక్కడున్న ప్రజలకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మల్లికార్జున, ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్ రెడ్డి, ఉపాధి కూలీలు ప్రజలు పాల్గొన్నారు.

## మధ్యంతర భృతిని మంజూరు చేయాలి




మదనపల్లె క్రైమ్ జనవరి 30 ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మధ్యంతర భృతిని ప్రకటించాలని ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల మధుసూదన్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్టియు రాష్ట్ర సంఘ పిలుపుమేరకు ఉద్యమ కార్యచరణలో భాగంగా మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు ఎస్టీయు నాయకులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పోకల మధుసూదన మాట్లాడుతూ 11వ పిఆర్సి గడువు పూర్తయి 30 నెలలు గడిచిన పిఆర్సి కమిటీ చైర్మన్ నియమించకపోవడం దారుణమన్నారు. 2023 జూలై నుండి అమలు కావలసిన పిఆర్సి ఆలస్యం అవుతున్నందున పెరిగిన ధరలకు అనుగుణంగా 30 శాతం మధ్యంతర భృతి (ఐ.ఆర్) మంజూరు చేయాలన్నారు. 2024 జనవరి నుండి నాలుగు విడతల డిఏ మంజూరు చేయవలసి ఉండగా కేవలం ఒక డిఏ తో సరిపెట్టడం ఏమిటని ప్రశ్నించారు. పెన్షన్ సౌలభ్యాలు సకాలంలో చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఈ. ఎల్ ఎన్ కాష్ మెంట్ బిల్లులు వెంటనే జమ చేయాలన్నారు. అలాగే సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానము అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 ఇప్పటికే చాలా రాష్ట్రాలు అమలు చేసినప్పటికీ మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. అనంతరం తాసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకులు గోపాల్ నాయక్, నాగ మోహన్ రెడ్డి, గిరిధర్ నాయక్, నరసింహులు, అశోక్, రెడ్డప్పరెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రమణారెడ్డి, హరినాథ్ రెడ్డి,జగన్మోహన్ రెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



నందలూరు, జనవరి 30, ప్రభాతవార్త :

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి ఆర్థిక సహకారంతో నందలూరు, పెనగలూరు, కోడూరు, పుల్లంపేట, రాజంపేట, చిట్వేల్, ఓబులవారిపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు శుక్రవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఈఓ నాగయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలతో పాటు విద్యార్థుల అభివృద్ధికి యూనియన్ లు కృషి చేయడం అభినందనీయమని తెలిపారు. గత నెలలో రాష్ట్ర ఉపాధ్యాయ రాష్ట్ర కార్యదర్శి అల్లం అశోక్ కుమార్ కూడా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారని గుర్తు చేశారు. ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో 597 మార్కులు సాధించిన విద్యార్థులకు లక్ష రూపాయలు చొప్పున నగదు ఇస్తానని ప్రకటించారు. పాటూరు జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి లత మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఇచ్చిన మూడు లక్షల రూపాయల మెటీరియల్ ను చక్కగా ఉపయోగించుకుని, మంచి మార్కులు తెచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎక్స్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు, మండల అధ్యక్ష, కార్యదర్శులు లీలా కృష్ణయ్య, లక్ష్మీకాంతమ్మ మార్కండేయ రెడ్డి, జిల్లా కౌన్సిలర్లు మోహన్ రాజు, షఫీ ఉల్లా, మహేశ్వర్ బాబు, నరసింహారావు, సేలం సుభాష్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిపాదిత భూమి సంయుక్త తనిఖీ

బద్వేల్, జనవరి 30, ప్రభాతవార్త



పోరుమామిళ్ల మండలం ముసలరెడ్డిపల్లి గ్రామంలో ప్రతిపాదిత సి ఏ (కాంపెన్సేటరీ అఫారెస్టేషన్) భూమిని శుక్రవారం సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో రెవెన్యూ డివిజనల్ అధికారి, చంద్రమోహన్, సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్, ప్రొద్దుటూరు మరియు కడప అటవీ డివిజన్‌కు చెందిన సునీల్ సంకేత్ గరుడ్, పోరుమామిళ్ల తహశీల్దార్ ఎన్. చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, బద్వేల్ టి. రఘురామయ్య, పోరుమామిళ్ల ఫారెస్ట్ రేంజ్ అధికారి రామనాథరెడ్డి పాల్గొన్నారు. ప్రతిపాదిత భూమి స్థితిగతులు, సరిహద్దులు, భౌగోళిక పరిస్థితులు తదితర అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు.

## మండలంలో పశు ఆరోగ్య శిబిరాలు...

ఖాజీపేట, జనవరి 30, ప్రభాతవార్త:



మండలం నందు శుక్రవారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రావులపల్లి గ్రామం నందు పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ శిబిరాల్లో వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న పశువులకు పరీక్షలు నిర్వహించారు. మొత్తం గర్భకోశ వ్యాధి కేసులు 38, సాధారణ వ్యాధి కేసులు 63, చూడు నిర్ధారణ కేసులు 23 నమోదు అయ్యాయని వైద్యాధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మండల పశు వైద్య అధికారి డాక్టర్ ఎం.లక్ష్మయ్య మాట్లాడుతూ జనవరి 19 నుండి మార్చి 30 వరకు పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి ఎం. లక్షుమయ్య, ఎల్.ఎస్. ఏపి పెంచలయ్య, పశు ఆరోగ్య సహాయకులు ఎం.శ్రీనివాసులు, అమ్జద్ అలీ, యుగంధర్ రెడ్డి, మనోజ్ మరియు గ్రామ రైతులు, పశుపోషకులు పాల్గొన్నారు.

## మాస కళ్యాణ మహోత్సవం



బ్రహ్మంగారిమఠం జనవరి 30 ప్రభాతవార్త.

భూత భవిష్యత్ వర్తమాన కాల జ్ఞానాన్నీ రచించిన వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ప్రాంగణంలో వున్నా కళ్యాణ మండపం నందు శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం ను మఠాధిపతి శ్రీ వేంకటాద్రి స్వామి ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించినట్లు మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. ఉభయ దాతలు భక్తుల సమక్షంలో రాజయోగ గృహస్థ ధర్మము అనే వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం సంప్రదాయానికి శుక్రవారం వెంకటాద్రి స్వామి వారి ధర్మపత్ని ఉమాదేవి కలిసి చేసిన తొలి అధికారిక మాస కళ్యాణంతో పునః పరిపూర్ణత లభించింది. ఈ కార్యక్రమంలో భక్తులు,పుర ప్రజలు మఠం సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అమరవీరులకు ఘన నివాళులు

కడప జనవరి 30 ప్రభాతవార్త.



30ఎ బెటాలియన్ యన్ సిసి కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ లలిత్ బాబు నేటి ఉదయం ఎర్రముక్కపల్లిలోని అమరవీరుల స్థూపం వద్ద ఘన నివాళులు అర్పించారు వారు మాట్లాడుతూ సరిహద్దుల్లోని సైనికుల ధైర్యసాహసాలతో వారి త్యాగాల, సమయస్ఫూర్తితో భారతదేశంలో ప్రజలు సురక్షితంగా ఉన్నారని దేశ రక్షణలో అమరులైన సైనికుల త్యాగాలు మరవలేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు, వీరనారీమణులు, మరియు మాజీ సైనిక సహకార గృహ నిర్మాణ సంఘం అధ్యక్షులు ఫిలిప్స్, హానరి కెప్టెన్ రాజశేఖర్ ఓబులేసు మోహన్ రంగా, లక్ష్మీనారాయణ రెడ్డి, డా. శివనాదన్, నాగరాజు, రమణయ్య కృష్ణ అనేకమంది మాజీ సైనికులు పాల్గొని పూలమాలతో అమరవీరులకు సైనిక స్థూపం వద్ద ఘన నివాళులు అర్పించారు.

## తాసిల్దార్‌కు వినతి పత్రం

సంబేపల్లి జనవరి 30 ప్రభాతవార్త



రాష్ట్ర ఎస్టియు సంఘం పిలుపుమేరకు సంబేపల్లి మండలం ఎస్‌టియు మండల నాయకులు తాసిల్దార్ సుబ్రమణ్యంరెడ్డికి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్లకు ప్రభుత్వం మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని చేయను పక్షంలో రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం దశలవారీగా పోరాటానికి పిలుపునివ్వడం జరుగుతుందన్నారు. ఎస్‌టియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు అంకం శివారెడ్డి మాట్లాడుతూ నిరంతరం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో మా డిమాండ్ ను 12వ వేతన సవరణ సంఘం ఏర్పాటు చేసి మధ్యంతర మృతి మంజూరు చేయాలని అన్నారు. ఉద్యోగుల ఉపాధ్యాయుల పెన్షనర్లకు చెల్లించాల్సిన నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్టియు మండల అధ్యక్షుడు ప్రధాన ఆర్థిక కార్యదర్శులు ధనుంజయ రెడ్డి రాజేంద్ర శరణయ్య డివిజనల్ కన్వీనర్ మురళికుమార్ ఉపాధ్యాయులకే ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షులు వెంకటయ్య రామకృష్ణారెడ్డి,పాపిరెడ్డి రాజారెడ్డి పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ సేవలు చిరస్మరణీయం

: ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షులు కేవి.సుబ్బారావు



బద్వేలు అర్బన్ ,జనవరి30, ప్రభాతవార్త:

జాతిపిత మహాత్మగాంధి 78వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం వాసవి క్లబ్ అధ్యక్షులు భూపాలం రాఘవేంద్ర, సెక్రటరీ చిందుకూరి వెంకటరమణ, ట్రెజరర్ బైసాని సుమంత్, వనితాక్లబ్ అధ్యక్షురాలు చాటకొండు కోటేశ్వరమ్మ, సెక్రటరీ, చిప్పగిరి వెంకటసుబ్బమ్మ, ట్రెజరర్ బచ్చుపార్వతమ్మ పలువురు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో మైదుకూరు రోడ్డులోని మహాత్మగాంధీ కాంస్య విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి వాసవిక్లబ్ మరియు వనితాక్లబ్ పిఎస్‌టీ లు కొండపల్లి సుభాష్, జిల్లా సెక్రటరీ కేవి.సుబ్బారావు, వైభవ్ ప్రసాద్, చాటకొండు వెంకటసుబ్బయ్య, మేథాహల్ భార్గవ్, అనుమల శెట్టి సిద్దయ్య, పెసల సుధాకర్, చింతకుంట ధనలక్ష్మితో పాటు పలువురు పాలల్గొన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా పలువురు పాదచారులకు పాయసం, వడలు, తినుబండారాలు పంపిణీ చేశారు. అనంతం వాసవి క్లబ్ అధ్యక్షులు రాఘవేంద్ర, వనితా క్లబ్ అధ్యక్షురాలు కొటేశ్వరమ్మ, జిల్లా సెక్రటరి కేవి.సుబ్బారావులు మాట్లాడుతూ 200 సంవత్సరాల బ్రిటీషు పాలనలో ఉన్న భారత దేశాన్ని విముక్తి కలిగించేందుకు గాంధీ అహింసాయుతంగా పోరాడి స్వాతంత్ర్యం సాదించారని,వారి సేవలు మరువలేనివన్నారు. నేటి యువత మహాత్మగాంధీ లాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ సుధాకర్, నాగరాజ, శ్రీనివాసులు, సుబ్బారావు, మోహన్, బెస్తవేముల శ్రీనుతో పాటు వాసవి, వనితాక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## చిలంకూరు ప్రభుత్వ వైద్యశాల తనిఖీ

యర్రగుంట్ల జనవరి30, ప్రభాతవార్త:



మండల పరిధిలోగల చిలంకూరు ప్రభుత్వ వైద్యశాలను శుక్రవారం కడప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు తనిఖీ చేశారు. వైద్యశాలలోని పలు రికార్డులను పరిశీలించారు అనంతరం ల్యాబ్, ఫార్మసీ,ఓపీల గురించి ఆరా తీశారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో చిలంకూరు వైద్యాధికారి గణేష్ కుమార్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


